www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ కు వినతి




3

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 16 | బుధవారం | 14 - 05 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

- రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల ఇందిరమ్మ ఇళ్లు
- పథకం అమలు తీరుపై సచివాలయంలో సమీక్షా సమావేశం
- అటవీ ప్రాంతాల్ని వదలి వారు బతక లేరు
- అందుకే వారు జీవించే ప్రదేశంలోనే ఇందిరమ్మ ఇళ్లు



# చెంచులకు తీపి కబురు

తొలిఅడుగు, హైదరాబాద్ : ఆదిమ గిరిజన తెగల్లో అతి బలహీన వర్గం చెంచులు. సంచార జీవనం సాగిస్తూ తరతరాలుగా సొంతింటికి నోచుకోని చెంచులకు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తీపి కబురందించనున్నది. రాష్ట్రంలోని పదివేల మంది చెంచులకు తమ ప్రభుత్వం సొంతింటి కల సాకారం చేయనున్నదని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 4 సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థల(ఐటీడీఏ) పరిధిలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి 10 వేల చెంచు కుటుంబాలను గుర్తించినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు తీరును మంగళవారం సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు మేరకు గిరిజన ప్రాంతాల్లోని చెంచులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. అడవుల్లో చిన్నచిన్న గుడిసెలు తప్ప చెంచులకు పక్కా ఇల్లు ఎలా ఉంటుందో ఊహకందని విషయమన్నారు. అటవీ ప్రాంతాల్ని వదలి వారు బతక లేరని అందుకే వారు జీవించే ప్రదేశంలోనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ ఏడాది ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌కు 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే.. ఐటీడీఏ పరిధిలోని గిరిజన అసెంబ్లీ సెగ్మెంట్లకు అదనంగా 500-700 ఇళ్లు కేటాయించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ఓ కొలిక్కి వచ్చిందన్న మంత్రి పొంగులేటి.. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో 20 శాతం ఇళ్లు బఫర్ కింద చేపట్టామన్నారు. పట్టణాలు, ప్రత్యేకించి జీహెచ్ఎంసీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

## భారత్ తీవ్రంగా దాడి చేసింది



### ఒప్పుకున్న పాకిస్థాన్ డిప్యూటీ పీఎం

తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విషయంలో పాకిస్థాన్ ప్రభుత్వం, అక్కడి రాజకీయ నాయకుల నుంచి పరస్పర విరుద్ధమైన ప్రకటనలు వెలువడుతున్నాయి. ఒకవైపు తమకేమీ నష్టం జరగలేదని, విజయం తమదేనని పాక్ ప్రధాని వంటి ఉన్నత

2లో..



## ఇంజనీరింగ్ అర్హతతో ఆర్మీ కొలువు

### - బీటెక్‌తో సైన్యంలోకి... టీజీసీ దరఖాస్తుల ఆహ్వానం

తొలిఅడుగు డెస్క్ : ఇంజినీరింగ్ విద్యను పూర్తిచేసిన లేదా ప్రస్తుతం చివరి సంవత్సరం చదువుతున్న ప్రతిభావంతులైన యువకులకు భారత సైన్యంలో చేరి దేశానికి సేవచేసే సువర్ణావకాశం వచ్చింది. ఇండియన్ ఆర్మీ, ప్రతిష్ఠాత్మక టెక్నికల్

2లో..



## తెలంగాణలో ఉరుములు, మెరుపులతో వర్షాలు

తొలిఅడుగు, హైదరాబాద్ : ఉత్తర దక్షిణ ద్రోణితో పాటు ఉపరితల చక్రవాక ఆవర్తనాల ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. క్యుములోనింబస్ మేఘాల కారణంగా పగటి పూట ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతు ఒడగా, సాయంత్రం వేళల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయని తెలిపింది. రానున్న నాలుగు రోజుల పాటు

2లో..

## పాకిస్థాన్‌ను మోదీ హెచ్చరికతో ఎందుకు వదిలేశారు?

### పాకిస్థాన్‌ను హెచ్చరికతో వదిలేయడంపై జయప్రకాశ్ నారాయణ్ కీలక విశ్లేషణ



తొలిఅడుగు, హైదరాబాద్ : భారత్-పాకిస్థాన్ సంబంధాల విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వైఖరి, ముఖ్యంగా పాకిస్థాన్‌ను తీవ్ర చర్యలకు బదులుగా కేవలం హెచ్చరికలతో సరిపెట్టారన్న భావనపై లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్ తన విశ్లేషణను అందించారు. దౌత్యనీతి, అంతర్జాతీయ వ్యవహారాలు చదరంగం ఆట కాదని, దేశాల మధ్య వ్యవహారాల్లో సంయమనం, పరిణతి అత్యంత కీలకమని ఆయన నొక్కిచెప్పారు. ప్రస్తుత కాలంలో ఏ దేశమూ మరో దేశాన్ని పూర్తిగా వినాశనం చేయలేదని డా. జయప్రకాశ్ నారాయణ్ స్పష్టం చేశారు. అమెరికా వంటి అగ్రరాజ్యం కూడా ఆఫ్ఘనిస్థాన్, వియత్నాం వంటి దేశాల విషయంలో పూర్తిగా విజయం సాధించలేకపోయిందని గుర్తుచేశారు. "యుద్ధం సమస్యలకు పరిష్కారం కాదు. అది కేవలం దూకుడుతనం అవుతుంది. మన దేశ

2లో..

## కల్తీ మద్యం తాగి 14 మంది మృతి



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: పంజాబ్‌లోని అమృతసర్ జిల్లాలో తీవ్ర విషాదం వెలుగులోకి వచ్చింది. కల్తీ మద్యం తాగి 14 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 15 మంది అస్వస్థతకు

2లో..

## డీఎస్పీ ఇంట్లో అక్రమంగా 100 బుల్లెట్లు




తొలిఅడుగు, హైదరాబాద్ : ప్రజలకు అండగా ఉంటూ అక్రమాలను అరికట్టాల్సిన పోలీసు అధికారులే అవినీతికి పాల్పడుతున్నారు. లంచాలకు అలవాటు పడి పేద ప్రజలను వేధిస్తున్నారు కొందరు పోలీసు అధికారులు. తాజాగా ఓ డీఎస్పీ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. సూర్యాపేట డిఎస్పి పార్థసారథి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. దీంతో హయత్ నగర్‌లోని ఆయన నివాసంతో పాటు మరికొన్నిచోట్ల ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. డీఎస్పీ పార్థసారథి ఇంట్లో అక్రమంగా 100 బుల్లెట్లు ఉన్నట్లు గుర్తించారు. అంతేకాకుండా, ఆయన ఇంట్లో భారీగా ఆస్తులకు సంబంధించిన పలు డాక్యుమెంట్లను కూడా గుర్తించారు. ఇల్లీగల్గా బుల్లెట్స్ ఉండడంతో ఏసీబీ అధికారులు హయత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పార్థసారధిపై హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## చార్మినార్ వద్ద సుందరీమణులు హెరిటేజ్ వాక్

తొలిఅడుగు, హైదరాబాద్ : మిస్ వరల్డ్-2025 పోటీదారులు మంగళవారం హైదరాబాద్ నగరంలోని పలు దర్శనీయ ప్రాంతాలను సందర్శించనున్నారు. ప్రపంచ ప్రఖ్యాత చార్మినార్ వద్ద హెరిటేజ్ వాకింగ్ నిర్వహిస్తారు. దాదాపు నాలుగు ప్రత్యేక బస్సుల్లో చార్మినార్ వద్దకు చేరుకునే 109 దేశాల సుందరీమణులకు పాత బస్తీలో పాపులర్ అయిన మార్ఫా వాయిద్యాలతో స్వాగతం పలుకుతారు. చార్మినార్ వద్ద ప్రత్యేకంగా ఫోటో షూట్ నిర్వహిస్తారు. అనంతరం చార్మినార్ సమీపంలోని

2లో..

## పాకిస్థాన్‌కు మరోసారి చురకలు



తొలిఅడుగు, హైదరాబాద్ : పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ దాయాది పాకిస్థాన్‌పై విరుచుకుపడుతున్న విషయం తెలిసిందే. తాజాగా పాక్‌కు ఆయన మరోసారి చురకలంటించారు. ప్రధాని షెహబాజ్ షరీఫ్, సైనిక చీఫ్ మునీర్‌లను ఉద్దేశించి 'ఎక్స్' వేదికగా ఒవైసీ చేసిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

2లో..

## అదంపూర్ ఎయిర్‌బేస్‌కు మోదీ



తొలిఅడుగు, న్యూఢిల్లీ : 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రవాదులు, వారికి ఆశ్రయం కల్పించిన పాకిస్తాన్‌కు గుణపాఠం నేర్పిన తర్వాత,

2లో..

## వరి ధాన్య కొనుగోలు సెంటర్ల తనిఖీ



తొలిఅడుగు, ధర్మపురి, మే 13 : మంగళవారం నందగిరి, ఐతుపల్లి పిఏసిఎస్, ఐకెపి వరి ధాన్య కొనుగోలు కేంద్రాలలో జగిత్యాల డి సి ఒ, మనోజ్ కుమార్, తహసిల్దార్ రవీందర్ నాయక్, ఏఎంసీ చైర్మన్ బుర రాములు గౌడ్,తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ... హమాలీలను పెంచి తొందరగా కొనుగోలు పూర్తి చేయాలని రైతులకు ఎలాంటి సమస్య లేకుండా చూసుకోవాలని గన్ని బ్యాగుల సమస్య ఉందని రైతులు వివరించగా అలాంటిది ఏదీ లేదని తూకం వేసిన వెంట వెంటనే గన్ని బ్యాగులు అందిస్తున్నామని వివరించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని తూకం వేసిన ధాన్యం బ్యాగులపై అకాల వర్షానికి తడవకుండా పరదలతో కప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు ఘౌటు లావణ్య గంగాధర్, చాట్ల విజయభాస్కర్, మ్యాకల మల్లయ్య, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తడగొండ రాజు పటేల్, సత్యనారాయణరెడ్డి, ఐలేని వంశీధర్ రావు, గోపు అశోక్ రెడ్డి, సుంకరి రవి, తడగొండ కుమార్, తిరుపతి, మూలరాంరెడ్డి ధన్యాల సురేష్, ముసిర నిక్షిత్ రెడ్డి, పలుమారు అంజయ్య పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం



తొలిఅడుగు, గజ్వేల్, మే 13 : కుకునూరుపల్లి మండలంలోని రామచంద్రపురం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన బండారి సాయి మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

– తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ జడ్పీటీసి మంగమ్మ రామచంద్రం



తొలిఅడుగు, గజ్వేల్, మే 13 : మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో మంగళవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది. పాములపర్తి గ్రామానికి చెందిన నరిగే సంధ్యారాణి కి 30 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ జడ్పీటీసి మంగమ్మ రామచంద్రం వారితోపాటు బిఆర్ఎస్ మాజీ యూత్ ప్రెసిడెంట్ కరుణాకర్,బాలస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణం కోసం 50 వేల రూపాయల విరాళం



తొలిఅడుగు, గజ్వేల్, మే 13 : ములుగు మండలం వాగునుర్తి తెలంగాణ స్టేట్ యూత్ వింగ్ ఏజెడ్ ఫౌండేషన్ చైర్మన్ జుబైర్ పాషా ములుగు మండలం వాగునుర్తి గ్రామ లో ఆలయ నిర్మాణం కోసం 50 వేల రూపాయలు అంద చేయడం జరిగింది.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం.

తొలిఅడుగు, గజ్వేల్, మే 13 : మండలం లోని దౌల్తాపూర్ గ్రామానికి చెందిన బాబు వారం రోజుల క్రితం విద్యుత్ షాక్ తో మృతి చెందారు, విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ ఎఫ్ డీ సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మంగళవారం బి అర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి ?10,000/– వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు,



ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి,గజ్వేల్ మార్కెట్ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి,మండల బి అర్ ఎస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ భాస్కర్,గ్రామ అధ్యక్షులు జూపల్లి మధు, సిద్దులు, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల జన్మదిన వేడుకలు

తొలిఅడుగు, ధర్మపురి, మే 13 : మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏఎంసి డైరెక్టర్ చాట్ల విజయభాస్కర్, ఆరవెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాటి నవీన్ కుమార్ గారి జన్మదిన వేడుకలను పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రామన్ గౌడ్ ఉపాధ్యక్షులు సందీప మల్లారెడ్డి తడగొండ రాజు మండల నాయకులు కదారి తిరుపతి చెట్ల కిషన్ చాట్ల ప్రశాంత్ వద్దూరి ప్రవీణ్ కుమార్ దీకొండ మహేందర్ నీరటి రాజేందర్ ఐలేని వంశీధర్ రావు బొమ్మగాని జితేందర్ గౌడ్ తడగొండ కుమార్ బొద్దు రమేష్ తడగొండ లక్ష్మణ్ మల్యాల ఎల్లయ్య కట్ల మల్లేశం పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## హనుమాన్ స్వాములకు అన్నప్రసాదం



తొలిఅడుగు, గజ్వేల్ మే 13 : రాయపోల్ ప్రసాద్ గౌడ్ లలిత దంపతులు సౌజన్యంతో గజ్వేల్ నల్లవాగుగడ్డ హనుమాన్ స్వాములకు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా రాయపోల్ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ హనుమాన్ దీక్ష స్వాములకు అన్నప్రసాదం అందజేయడం సంతోషంగా ఉందని అందరికీ హనుమాన్ స్వామి కరుణాకటాక్షాలతో అందరూ సౌభాగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు, హనుమాన్ మాల ధారణ వల్ల సంపూర్ణ ఆరోగ్యం, కోరిన కోర్కెలు నెరవేరుతాయని అన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ కు వినతి

తొలిఅడుగు, హుజురాబాద్, మే 13 : జమ్మికుంట పట్టణంలోని 15 వార్డులో ఉన్నటువంటి అతి ముఖ్యమైన సమస్యగా మారినటువంటి రోడ్డుకి ఇరువైపులా లైటింగ్స్ ఉన్నప్పటికీ ఏదైతే 4 దారులను కలిపే చౌరస్తా ఎస్సీ, బీసీ కాలనీలో పెద్ద హై మాస్ట్ లైటింగ్ లేక వార్డు ప్రజలు రాత్రి వేళల్లో అధిక ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో వ్యవసాయ పనులు చేసుకొని తిరిగి వచ్చే గ్రామస్తులకు, వల్భపూర్ నుండి కేశవపురం మీదుగా జమ్మికుంటకు వచ్చే వాహనదారులకు కళాశాలల నుండి వచ్చే విద్యార్థులకు కొంత సమస్యగా ఏర్పడడం జరుగుతుంది కావున ఈ హై మాస్ట్ లైటింగ్ సమస్య గురించి 15వ వార్డు కేశవపురం ప్రజల తరపున జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చి హై మాస్ట్ లైట్ సమస్యలను పరిష్కరించాలని 15వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతకాల ప్రవీణ్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సజ్జు, సురేష్, రమేష్, నవీన్, రాజకుమార్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.




## క్రమంగా దిగి వస్తున్న పసిడి, వెండి ధరలు..

తొలిఅడుగు, అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. అయితే ఇప్పుడిప్పుడే వాణిజ్య యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా దిగివస్తున్నాయి. దీంతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది. క్రమంగా దిగి వస్తుంది. ఇదే బాటలో వెండి కూడా పయనిస్తూ.. రోజు రోజుకీ దిగి వస్తుంది.అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. అయితే ఇప్పుడిప్పుడే వాణిజ్య యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా దిగివస్తున్నాయి. దీంతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది. క్రమంగా దిగి వస్తుంది.

# గంజాయికి బానిసలైన యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**– కౌన్సిలింగ్ నిర్వహించిన సీఐ కరుణాకర్ ను అభినందించిన ఏసీపీ శ్రీనివాస్**



తొలిఅడుగు, హుజురాబాద్, మే 13 : గంజాయి మత్తుకు బానిసలైన ఐదుగురు యువకులను హుజురాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో గంజాయి వినియోగం, అమ్మకం జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో గొడిశాల సురేష్ (35)తుమ్మనపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి భద్రాచలం ప్రాంతం నుంచి గంజాయిని తెచ్చి ఇతరులకు విక్రయిస్తున్నాడని గుర్తించారు. పోలీసుల విచారణలో గంజాయి సేవిస్తున్నవారిగా తుమ్మనపల్లి గ్రామానికి చెందిన గోపగాని నితిన్ (24), బోర్నపల్లి గ్రామానికి చెందిన మద్రిపల్లి అనిల్ (25), సింగపురం గ్రామానికి చెందిన అలకపల్లి రాకేష్ (20), అమ్మనగుర్తి గ్రామానికి చెందిన లంక దాసరి రాజ్ కుమార్ (27) పేర్లు వెలుగులోకి వచ్చాయి. ఈ యువకులు మధ్య తరగతి కుటుంబాలకి చెందిన వారు కావడంతో, వారిలో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో వారి తల్లిదండ్రుల సమక్షంలో మంగళవారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ జి మాట్లాడుతూ%ొ%. మత్తుపదార్థాల వినియోగం, అమ్మకం చట్టరీత్యా తీవ్ర నేరమని, ఇకపై ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే %చీణూూ% చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టం ప్రకారం శిక్షలు ఇలా ఉన్నాయి: తక్కువ పరిమాణం (100 గ్రాముల లోపు): 6 నెలల జైలు లేదా రూ. 10,000 జరిమానా మధ్య పరిమాణం (100 గ్రాములు %-% 1 కిలో): 10 సంవత్సరాల జైలు లేదా రూ. 1 లక్ష జరిమానా పెద్ద పరిమాణం (1 కిలో %-% 20 కిలోలు): 10%-%20 సంవత్సరాల జైలు, రూ. 1%-%2 లక్షల జరిమానా వాణిజ్య పరిమాణం (20 కిలోల కంటే ఎక్కువ): అదే శిక్షల వర్తింపు%ొ%. హుజురాబాద్ డివిజన్ పరిధిలో డ్రగ్స్ సేవిస్తున్న ప్రదేశాలను గుర్తించి, నిరంతర నిఘా పెట్టబడుతోందని, దాదాపు 75 "ఆంటీ డ్రగ్స్ కమిటీల"ను ఏర్పాటు చేశామని ఏసీపీ తెలిపారు. మత్తుపదార్థాల వినియోగం కనిపిస్తే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. యూరిన్ టెస్టింగ్ కిట్ల ద్వారా గంజాయి, డ్రగ్స్ సేవించిన వ్యక్తులను గుర్తించవచ్చని వివరించారు. ఈ ఆపరేషన్‌లో కృషి చేసిన హుజురాబాద్ సీఐ కరుణాకర్, ఎస్ఐ నరేందర్ రెడ్డిలను ఏసీపీ శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు.

# భవిష్యత్తు నీటి భద్రతకు ఇంకుడు గుంతలు ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి.!

**– సమర్థవంతమైన నీటిపరిష్కారం కోసం అందరూ భాగస్వాములు కావాలి**



తొలి అడుగు, జూలూరుపాడు, మే 13 : వర్షపు నీటి వినియోగం ద్వారా భూగర్భజలాలను భద్రపరచడం, భవిష్యత్తులో నీటి కొరతను నివారించడానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక ఆదేశాల మేరకు, జిల్లాలోని ప్రతి మండలంలో ఇంకుడు గుంతల తవ్వకాలు ప్రారంభమయ్యాయి. రాబోయే వర్షాకాలంలో వర్షపు నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి, వాటిలో గుంతలు తవ్వాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంకుడు గుంతలు వర్షపు నీటిని భూగర్భంలోకి చొరబెట్టి, భూగర్భ జలాలను పెంచుతాయని అన్నారు. ఈ గుంతలు సమర్థ వంతంగా పనిచేస్తాయి, ఎందుకంటే వర్షపు నీరు గుంతల్లో నిలిచి భూమిలోకి నెమ్మదిగా చొరబడుతుంది. ఈ ప్రక్రియ వేసవికాలంలో నీటి కొరతను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. జూలూరుపాడు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాల్లో, పల్లపు భూముల్లో, బోరుబావుల సమీపంలో, చేతిపంపుల దగ్గర బృహత్ పల్లె పకృతి వనాలు, పల్లె ప్రకృతి వనాలు సెగ్రెగ్ షన్ షేడ్స్ ప్రతి ఇంటి ప్రాంగణము నందు ఇంకుడు గుంతలు తవ్వా లని సూచించారు. ఈ చర్య ద్వారా రైతులకు మోటార్ల పనితీరు మెరుగవుతుందని, బోర్లకు అధిక ఖర్చు తగ్గుతుందని ఆయన వివరించారు. వర్షపు నీటిని సమర్థవంతంగా నిలుపుకోవడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి, భవిష్యత్తులో వ్యవసాయం, త్రాగునీటి భద్రతకు లాభప్రదమైన పరిష్కారం అందించగలుగుతాయని మరియు గుంతల పరిమాణాన్ని వర్షపాతం, భౌగోళిక స్వభావం, నేల గుణములు వంటి అంశాల ఆధారంగా నిర్ణయించాలని సూచించారు. భూగర్భ జలాల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ స్థాయిలో భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. రైతులు వర్షాకాలంలో మోటార్లను, బోర్లను అధిక ఖర్చుతో ఉపయోగించడాన్ని నివారించేందుకు ఈ గుంతలు ముఖ్యపాత్ర పోషిస్తాయని ఎంపీడీవో తెలిపారు.

# ఇల్లంతకుంట రాములోరిని దర్శించుకున్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు




తొలిఅడుగు, హుజురాబాద్, మే 13 : బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని స్థానిక బిజెపి నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు శేషం వంశీధర చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి సంపత్ రావు రబోయే రోజుల్లో ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని ఉన్నత పదవులను పొందాలని ఆశీర్వచనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంపత్ రావు తో పాటు జమ్మికుంట మున్సిపల్ మాజీ ఛైర్మన్ శీలం శ్రీనివాస్, ఇల్లందకుంట మండలం మాజీ బిజెపి అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,తడిగొప్పుల రమేష్,మట్ట పవన్ రెడ్డి,కమ్మగోని అజయ్,పుట్ట శ్రీధర్,మామిడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ స్వాములకు అన్నప్రసాదం



తొలిఅడుగు, గజ్వేల్ మే 13 : రాయపోల్ ప్రసాద్ గౌడ్ లలిత దంపతులు సౌజన్యంతో గజ్వేల్ నల్లవాగుగడ్డ హనుమాన్ స్వాములకు మహా అన్న ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా రాయపోల్ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ ... హనుమాన్ దీక్ష స్వాములకు అన్నప్రసాదం అందజేయడం సంతోషంగా ఉందని అందరికీ హనుమాన్ స్వామి కరుణాకటాక్షాలతో అందరూ సౌభాగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. హనుమాన్ మాల ధారణ వల్ల సంపూర్ణ ఆరోగ్యం, కోరిన కోర్కెలు నెరవేరుతాయని అన్నారు.

# హుజురాబాద్ నియోజకవర్గానికి మిగిలిన 5,000 దళిత బంధు లబ్ధి దారులకు వెంటనే రెండవ విడత నిధులు విడుదల చేయండి

**– కరీంనగర్ కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

తొలిఅడుగు, హుజురాబాద్, మే 13 : హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన దళిత బంధు పథకంలో ఇంకా మంజూరు కాకుండా మిగిలిపోయిన సుమారు 5,000 లబ్ధిదారులకు తక్షణమే రెండవ విడత నిధులు విడుదల చేయాలని కోరుతూ, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ జిల్లా కలెక్టర్ ని సోమవారం కలిసి వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ %-


%"తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన దళిత బంధు పథకాన్ని ప్రారంభించిన తెలంగాణ తొలి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. హుజురాబాద్ నియోజకవర్గానికి ఈ పథకం కింద 18,000 లబ్ధిదారులకు రూ. 10 లక్షల చొప్పున మంజూరు చేసిన నిధులు ఒక దిశగా మార్గదర్శకంగా నిలిచాయి. ఇప్పటివరకు 13,000 మందికి నిధులు విడుదలై, వారు తమ యూనిట్లను విజయవంతంగా అమలు చేసుకున్నారు. అయితే మిగిలిన సుమారు 5,000 మంది లబ్ధిదారులు ఇప్పటికీ ఎదురుచూస్తున్నారు. వారి ఖాతాల్లో పైసలు జమ అయినప్పటికీ వాటిని ఫ్రీజ్ చేసి ఉంచడమే వారి కుటుంబాల ఆర్థిక స్థితిని దెబ్బతీసింది."

"ఈ నిధుల విడుదలకు ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసినా, ఇప్పటికీ ఒక్క లబ్ధిదారుడికీ నిధులు విడుదల కాలేదు. ప్రభుత్వంపై అదనపు భారం లేకుండా ఇప్పటికే జమ అయిన ఈ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను," అన్నారు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రధాన డిమాండ్లు:

1. లబ్ధిదారుల ఖాతాల్లో ఉన్న ఫ్రీజ్‌ను తక్షణమే ఎత్తివేయాలి.
2. మిగిలిన 5,000 లబ్ధిదారులకు రెండవ విడత నిధులు వెంటనే విడుదల చేయాలి.

ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ బండ శ్రీనివాస్, ఇల్లందకుంట మాజీ ఎంపీపీ పావని వెంకటేశ్, మొలుగు దిలీప్, నాగి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంక్ మేనేజర్ లతో మున్సిపల్ కమిషనర్ సమావేశం

తొలిఅడుగు, గజ్వేల్, మే 13 : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపల్ కమీషనర్ గోల్కొండ నర్సయ్య బ్యాంక్ మేనేజర్ లతో ఫీల్డ్ ఆఫీసర్లతో రాజీవ్ యువ వికాస్ లోన్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. కమీషనర్ బ్యాంకర్లుతో రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు ఫారాలను త్వరగా పరిశీలన చేసి అర్హుల జాబితాను ఇవ్వాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీవో బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



# సంపాదకీయం


రిజర్వేషన్లపై కులగణన ప్రభావం

భారత దేశంలో బ్రిటిష్ పాలనా కాలం నుండే జనాభాను లెక్కించడం మొదలైంది. 1881లో మొదలైన జనగణన ప్రతి పదేళ్ళకోసారి లెక్కించడం జరుగుతున్నది. 1931 జనగణన వరకు కులాల వివరాల్ని కూడా సేకరించేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951లో జరిగిన జనగణన నుండి షెడ్యూల్డు కులాలు, తెగల వారిని మినహాయించి మిగిలిన కులాల వివరాల్ని నమోదు చేయడం లేదు. 2021 లో జరగాల్సిన జనగణన కరోనా మహమ్మారి వల్ల జరగలేదు. వివిధ రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు, తదనంతరం లోక్‌సభ ఎన్నికలు జరగడంతో జనాభా లెక్కలు వాయిదా పడుతూ వచ్చాయి. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన కూడా చేయాలని కాంగ్రెస్ పార్టీతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం అనూహ్యంగా జనాభా లెక్కలతోపాటు కులగణన కూడా చేయనున్నట్లు ప్రకటించింది. జనాభా లెక్కలు అనే అంశం భారత రాజ్యాంగంలోని కేంద్ర జాబితాలో పేర్కొనబడిన అంశం కాబట్టి కేంద్రమే సమగ్రంగా జనగణన చేస్తామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. భారత దేశమంటే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. వివిధ మతాలు, కులాలు, ప్రాంతాలు, భాషలు, సంస్కృతులు, ఆచార వ్యవహారాలు ఎన్ని ఉన్నా మనమంతా భారతీయులమనే భావన ఇక్కడి ప్రజల్లో బలంగా ఉంటుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగే ఎనిమిదో జనగణన ఇది. దీంట్లో కులాలవారీగా వివరాల్ని సేకరించడం ద్వారా దేశంలో ఉన్న 28 రాష్ట్రాలు, 8 కేంద్ర ప్రాంత పాలిత ప్రాంతాల్లో ఆయా సామాజిక వర్గాల్లోని కులాల జనాభాతోపాటు వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు, విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో వారి వాటా కూడా తెలిసే అవకాశం ఉంటుంది. దేశంలో జనాభాను ఒసి, బిసి, ఎస్‌సి, ఎస్‌టి సామాజిక వర్గాలుగా వర్గీకరించారు.

అయితే ఒక్కో కులం, ఒక్కో రాష్ట్రంలో, ఒక్కో వర్గంలో ఉంటుంది. వివిధ రాష్ట్రాల్లో ఆయా కులాల సామాజిక, ఆర్థిక వెనకబాటు ఆధారంగా ఈ విధంగా వర్గీకరించబడ్డాయని చెప్పవచ్చు. ఒక రాష్ట్రంలో ఒక సామాజిక వర్గం ఒసి జాబితాలో ఉంటే మరో రాష్ట్రంలో బిసి జాబితాలో చేర్చబడింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 1976 వరకు బిసి జాబితాలో ఉన్న కొన్ని కులాల్ని ఎస్‌టి జాబితాలోకి చేర్చడం జరిగింది. ఇప్పటికీ చాలా కులాలు తమను బిసి, ఎస్‌సి, ఎస్‌టిల జాబితాలో చేర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్ని డిమాండ్ చేస్తున్నాయి. జనాభా లెక్కలతోపాటు కులాల వారీగా వివరాల్ని సమగ్రంగా సేకరించడం వల్ల దేశవ్యాప్తంగా ఏయే కులాలు సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనకబాటుకు గురయ్యాయో తెలుసుకునే అవకాశం ఉంటుంది. దీని ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించే సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగే వీలుంటుంది. గత లోక్‌సభ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా కులగణన జరపాలని పెద్ద ఎత్తున కాంగ్రెస్ ప్రచారం చేసింది. తాము అధికారంలోకి వస్తే రిజర్వేషన్ పరిమితిని తొలగిస్తామని కూడా చెప్తోంది. దేశవ్యాప్తంగా పౌరులందరికీ విద్య, ఉద్యోగావకాశాలతోపాటు, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని కల్పించడం రిజర్వేషన్ ముఖ్య ఉద్దేశంగా చెప్పవచ్చు. 2011 జనగణన ప్రకారం దేశంలో ఎస్‌సి సామాజిక వర్గజనాభా 16.6% అయితే వారికి 15% రిజర్వేషన్, ఎస్‌టి జనాభా 8.6% అయితే వారికి 7.5% రిజర్వేషన్ అమలవుతుంది. ఒబిసి జాబితాలో ఉన్న వారికి 27% రిజర్వేషన్ అమలు అవుతుంది. అయితే ఒబిసి జనాభా ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంది. పేదరికానికి కులం, వర్గంతో సంబంధం లేదని 2019 లో కేంద్ర ప్రభుత్వం ఒసిల్లోని పేదల కోసం ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాల రిజర్వేషన్ ప్రయోజనాలకు నష్టం వాటిల్లకుండా 103 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఇడబ్లుఎస్ చట్టం తీసుకువచ్చి 15(6), 16(6) ఆర్టికల్స్ ప్రకారం 10% రిజర్వేషన్‌ను కల్పించింది. దీంతో దేశంలోని ఒసి, బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల్లో అర్హులైన ప్రతి వ్యక్తికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ ఫలాలు దక్కేందుకు అవకాశం ఏర్పడింది.రిజర్వేషన్ అనే అంశం సమాజంలోని సామాజిక న్యాయం, సమానత్వం, చట్టపరమైన పరిమితుల మీద ఆధార పడి ఉంటుంది. ఈ అంశం పై భారత సుప్రీంకోర్టు 1992లో ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో 50% పరిమితిని నిర్దేశించింది. తెలంగాణలో కాంగ్రెస్ 2023 ఎన్నికల్లో బిసిలకు కామారెడ్డి డిక్లరేషన్‌లో 42% రిజర్వేషన్ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ వ్యాప్తంగా కులగణన నిర్వహించి రాష్ట్ర జనాభా 3.70 కోట్లని తెలిపింది. దేశంలో రిజర్వేషన్ పెంపు అంశం తెర మీదకు వచ్చినపుడు అందరికీ తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్ విధానం గుర్తుకు వస్తుంది. కానీ అక్కడ ఈ అంశాన్ని రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్‌లో చేర్చడం వల్ల న్యాయ సమీక్షకు అతీతంగా మారింది. 2007లో వచ్చిన ఐ.ఆర్ కోయల్హో కేసులో సుప్రీం కోర్టు తీర్పు చెబుతూ 9 వ షెడ్యూల్‌లో చేర్చిన అంశాలు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధంగా ఉండరాదని, అవి న్యాయ సమీక్షకు అతీతం కావని పేర్కొంది. రిజర్వేషన్ పెంపు అంశం కేంద్ర పార్లమెంటు అధికార పరిధిలో రాజ్యాంగ సవరణతో ముడిపడి ఉంటుంది. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణన కూడా నిర్వహించనున్నట్లు కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఈ ప్రభావం రిజర్వేషన్ల పై ఏ విధంగా ఉండబోతుందో అన్నదానికి కాలమే సమాధానం చెప్తుంది.

# మద్యం వ్యాపారుల నయా దందా...

- ఇష్టరాజ్యంగా వైన్స్ షాప్ ల నిర్వహణ
- సమయ పాలనకు మంగళం
- బెల్టుషాపులే ఫుల్లు.. వాటి కోసమే వైన్ షాప్ లు...
- అడ్డుగోలుగా మద్యం విక్రయాలు
- ధనార్జనే ధ్యేయంగా దండుకుంటున్న వ్యాపారులు
- మామూలు'గా తీసుకుంటున్న అధికారులు
- తనిఖీలను మరచిన ఎక్సైజ్ అధికారులు
- వారి కనుసన్నలోనే మద్యం విక్రయాలు







మణుగూరు, మే 13 తొలిఅడుగు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో బెల్టుషాపులకు అడ్డుగోలుగా మద్యం విక్రయస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ వైన్‌షాప్ యజమానులు కొత్తరకం దందాకు తెరలేపారని సామాజిక సేవకుడు కర్నె బాబురావు ఆరోపించారు. మంగళవారం ఆయన మీడియాకు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం నుండి మద్యం దుకాణాలను టెండర్ ద్వారా పొందిన మద్యం వ్యాపారులు వైన్ షాప్ లను సమయానుసారం తెరచి ఉంచకుండా కేవలం సాయంత్రం సమయంలో తెరిచి బెల్ట్‌షాప్‌ల ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధన మేరకు ప్రతి వైన్ షాప్ ఉదయం 10 నుండి సాయంత్రం 10 గంటల వరకు మద్యం విక్రయాలు జరపాలి. కానీ ఇవేమీ తమకు పట్టినట్టు వైన్ షాప్ నిర్వాహకులు షాపులకు వచ్చిన మద్యం నిల్వలను సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా కేవలం బెల్టు షాపులకు మాత్రమే పరిమితం చేస్తూజేబులు నింపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వినియోగదారునికి అందుబాటులో ఉండవలసిన సమయంలో సైతం నిర్వాహకులు వైన్ షాపులకు తాళం వేసి ఉంచడంతో వైన్స్ కొనుగోలు చేయడానికి వచ్చిన వారందరూ తిరిగి బెల్టుషాపుల వైపు వెళ్తున్నారని ప్రత్యక్షంగా వైన్ షాప్ నిర్వాహకులే బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.ఒకవేళ వైన్ షాప్ తెరిచి ఉన్నా ప్రముఖ కంపెనీలకు చెందిన బీర్లు స్టాక్ లేదంటూ నిర్వాహకులు సమాధానం ఇస్తున్నారని, వైన్‌షాప్‌లో అమ్మ వలసిన బీర్లు అక్కడ దొరకకపోవడమే కాకుండా ఎక్కువ రేటుకు బెల్ట్ షాపుల్లో లభించడంతో చేసేదేమీలేక అధిక ధరలకు బెల్ట్‌షాప్‌లో మద్యం కొనుగోలు చేసి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు.సమయపలన పాటించని వైన్ షాపులపై తనిఖీలు నిర్వహించకుండా ఎక్సైజ్ అధికారులు శోధ్యం చూస్తున్నారని ధ్వజమేత్తరు. ఎమ్మార్పీ కన్నా అధిక ధరలకు అమ్ముతూ అందినకాడికి దండుకుంనెందుకు పోటీపడి వైన్‌షాపులను దక్కించుకున్న వ్యాపారులు దానిని తిరిగి రాబట్టుకునేందుకు ఇష్టరాజ్యంగా వైన్స్ షాప్ లను నిర్వహిస్తున్నారనీ, క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ లేకపోవడమే మద్యం వ్యాపారుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నదన్నారు.మండలంలో వందల సంఖ్యలో

బెల్ట్‌షాపులు ఉన్నాయంటే వారి అక్రమ మద్యం వ్యాపారాన్ని ఏరీతిలో సాగిస్తున్నారో అర్థమవు

తుందన్నారు.ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం తోనే అడ్డుగోలుగా మద్యం విక్రయాలు

జరుపుతూ ధనార్జనే ధ్యేయంగా వ్యాపారులు దండుకుంటున్నారని బాబురావు విమర్శించారు.

అన్ని ప్రభుత్వ శాఖల్లో ఒకటిగా ఉన్న ఎక్సైజ్ శాఖ పినపాక నియోజకవర్గంలో అసలు పనిచేస్తుందా లేదా అన్న అనుమానాలకు దారి తీసేలా వారి పనితీరు ఉందన్నారు.బెల్ట్,వైన్స్ షాపుల్లో నిర్భయంగా అధిక ధరలతో లిక్కర్ అమ్మకాలు సాగిస్తుంటే ఎక్సైజ్ అధికారుల యంత్రాంగం మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం ఏమిటని, వారి మౌనం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. నియోజకవర్గం వ్యాప్తంగా మద్యం దందా జోరుగా సాగుతున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ విజిలెన్స్ అధికారులకు మాత్రం కానరాకపోవడం అనుమానాలకు తావిస్తుందన్నారు. కనీసం అధికారులు మద్యం దందా కట్టడిని మరిచారని,లిక్కర్ అక్రమ దందాను అరికట్టాల్సిన విజిలెన్స్ అధికారులు పట్టించుకోవడం లేదన్న విషయం స్పష్టమవుతోందన్నారు.జిల్లా స్థాయి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక దాడులకు దిగకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఊరూరా బెల్ట్‌షాపులు కొనసాగుతున్నా పట్టించుకోవడం లేదని, గుడుంబా తయారీదారులను నియంత్రించేందుకంటూ కాలం పొద్దుపుచ్చే విధులు, విధానాలు అనేఎక్సైజ్ అధికారులు మద్యం దందాను కూడ నియంత్రించాలని ఆయన కోరారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు మండలంలోజరుగుతున్న మద్యం నయా దందాపై దృష్టి పెట్టి, మద్యం దందాను కట్టడి చేసే విధంగా చర్యలు చేపట్టాలని, వైన్ షాపులు సమయ పాలన పాటించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిచో ఈ అక్రమ మద్యం విక్రయాలు, సమయ పాలన పాటించని వైన్ షాపులపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

# ఈటెల దిష్టిబొమ్మను దగ్ధం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

తొలిఅడుగు, హుజురాబాద్, మే 13 : ఈరోజు హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ రెడ్డి తెలంగాణ వచ్చిన తొలి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా వారు నిర్వహించిన బాధ్యతల వల్ల నేడు అనుభవిస్తున్న తెలంగాణ ప్రజల గోస వారికే చెందుతుందని వారు కేసీఆర్ గారి పై యుద్ధం చేస్తానని చెప్పి ఆలయ భూములను ఆక్రమించిన కేసులో ఎక్కడ జైల్లోకి వెళ్లాల్సి వస్తుందని భారతీయ జనతా పార్టీ లోకి మారి బాగా మాసిన బురద బట్టలు వాషింగ్ మిషన్ లో వేస్తే ఎలా తెల్లబడతాయో బిజెపి పార్టీలో మారిన తర్వాత నేను అలానే ఉన్నాను అని భ్రమ పడుతున్న.... నాపైన ఎటువంటి అవినీతి మరకలేదు అని నేడు రాష్ట్ర అభివృద్ధికి గడిచిన కొన్ని సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపుల్లో గాడిది గుడ్డు సున్నా ప్రవేశపెడుతోంది తెలంగాణ ప్రజలు గమనిస్తున్న తీరును వారు ఎలా మభ్య పెట్టాలో తెలియక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బురదజల్లే వ్యాఖ్యలు చేయడం మానుకొని తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ప్రభుత్వం ఇవ్వవలసిన నిధులపై గట్టిగా మాట్లాడి దమ్ము ధైర్యం ఉంటే నిధులు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ మరొక మారు ముఖ్యమంత్రి పై గాని రాష్ట్ర మంత్రులపై గాని అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే మా యూత్ కాంగ్రెస్ నాయకులు మిమ్మల్ని రోడ్ల మీద తిరగకుండా చేస్తామని హెచ్చరిస్తున్నాం.. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్



యూత్ మండల ఉపాధ్యక్షులు మేకల రాజ్ కుమార్, చల్లురి విష్ణు వర్ధన్, సంపంగి అరుణ్, ప్రధాన కార్యదర్శి పంజాల రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు గోస్కుల మధుకర్ బన్నీ, సంపత్, ఏనుగుల బన్నీ, కృష్ణంరాజు, సాయి, అజయ్, ప్రదీప్, జాన్సన్, సాయి, హర్ష,శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నియోజకవర్గం యాదవ కమ్యూనిటీ చిన్నకోడూరు డైరెక్టర్ గా వంగ సంపత్ ఏకగ్రీవం



తొలి అడుగు, చిన్నకోడూరు, మే 13 : సిద్దిపేట నియోజకవర్గ యాదవ కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ ఎన్నికల్లో చిన్నకోడూరు మండల డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనవంటి మేడిపల్లి తాజా మాజీ సర్పంచ్ వంగ సంపత్ గారిని శాలువాతో ఘనంగా సన్మాంనించిన నియోజకవర్గం ఫంక్షన్ హాల్ తాజా మాజీ ప్రధాన కార్యదర్శి మీసం మహేందర్ యాదవ్, చిన్నకోడూరు మండల యాదవ సంఘము అధ్యక్షులు సందబోయిన పర్శరం ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సంపత్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన చిన్నకోడూరు యాదవ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ నియోజకవర్గ యాదవ్ కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ అభివృద్ధికి కృషి చేస్తానాన్నరు ఈ కార్యక్రమం లో యాదవ నాయకులు కౌన్సిలర్ పయ్యావుల ఎల్లం యాదవ్, మామిండ్ల ఐలయ్య యాదవ్, ఐతం రాజు యాదవ్, రామంచ మాజీ సర్పంచ్ శ్రీకాంత్ యాదవ్, కన్నబోయిన రాజు యాదవ్, సందబోయిన నాగరాజు యాదవ్, మల్లికార్జున యాదవ్, రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హుజూరాబాద్ నియోజకవర్గ స్థాయి సమావేశం

**– టీజెఫ్ రజతోత్సవ వేడుకలకి భారీగా తరలి వెళ్ళాలని తీర్మాణం**



తొలిఅడుగు, హుజురాబాద్, మే 13 : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హుజూరాబాద్ నియోజకవర్గ స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు చెరుకు గోపాల కృష్ణ అధ్యక్షతన విజయవంతంగా జరిగింది. ఈ సమావేశంలో జర్నలి స్టులు మూడు కీలక తీర్మాణాలను ఆమోదించారు. సమావేశంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గోపాలకృష్ణ మాట్లాడు తూ,రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ నాయకత్వంలో మే 31,2025న హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజెఫ్) 25 ఏళ్ల రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు.యూనియన్ బలోపేతం కోసం అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేసే ఏకైక సంస్థ 143 అని ఆయన కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన టీజెఫ్ రజతోత్సవ వేడుకలకు కరీంనగర్ జిల్లా నుండి భారీ సంఖ్యలో జర్నలిస్టులు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా హుజూరాబాద్‌లో యూనియన్ నూతన అడ్‌హాక్ కమిటీని ప్రకటించారు. కన్వీనర్ గా గూడూరి కొండాల్ రెడ్డి,కో కన్వీనర్ లుగా శ్యామ్,శ్రీనివాస్ లని నియ మించారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో రాబోయే 15 రోజుల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయిం చారు. అలానే మే 31, 2025న హైదరాబాద్‌లో జరిగే టీజెఫ్ 25 ఏళ్ల రజతోత్సవ వేడుకలకు భారీగా తరలివెళ్లాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ లోని పలువురు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు యూనియన్ సభ్యత్వాన్ని స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చెరుకు గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి బోనాల తిరుమల్, కోశాధికారి జేరిపోతుల సంపత్,సీనియర్ జర్నలిస్టులు మండల యాదగిరి,కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్‌పై ఆపరేషన్ సిందూర్ దేశ సమ్మేళనానికి ప్రతీక

**– సైన్యం శౌర్యానికి, శాస్త్రవేత్తల తెలివితేటలకు, దేశ ప్రజల ఐక్యతకు సెల్యూట్: మర్రి మల్లారెడ్డి**



తొలిఅడుగు, మణుగూరు, మే 13 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం,దేశ భద్రత, మహిళల గౌరవ రక్షణ కోసం భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమై దేశ ప్రజల మనోభావాలకు న్యాయం చేసిన ఘటనగా నిలిచిందని మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. పహల్గామ్‌లో ఉగ్రవాదులు నిర్వహించిన దారుణ దాడి అనంతరం కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్‌పై నిర్వహించిన ఈ ప్రతీకార చర్య దేశ భద్రతా చరిత్రలో ఓ తిరుగుబాటు ఘట్టంగా నిలిచిందన్నారు. ఈ మేరకు మల్లారెడ్డి మాట్లాడుతూ, ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయిన ఘటన ప్రతి భారతీయుడి హృదయాన్ని కలచివేసింది. కుటుంబ సభ్యుల కళ్లముందే తమవారిని ఉగ్రవాదులు హత్య చేయడమంటే మానవత్వాన్ని అణచివేయడమే. అటువంటి కుట్రలకు కేంద్రం తగిన సమాధానంగా ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది అని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో భారత క్షిపణులు, డ్రోన్లు ఉగ్ర శిబిరాలపై ఖచ్చితంగా దాడులు చేసి, పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలతో పాటు, వారి సైనిక స్థావరాలు, వైమానిక కేంద్రాలపై సమర్థవంతమైన ఆక్రమణలు జరిపినట్టు వివరించారు. పాకిస్తాన్ ఉక్కిరిబిక్కిరై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శరణు వేడిన స్థితి చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో భారత్ కాల్పుల విరమణకు అంగీకరించినప్పటికీ, ప్రతిష్టను నిలబెట్టుకున్నది అన్నారు. మన కూతుళ్లు, తల్లుల నుదుటి సిందూరాన్ని పోగొట్టే ప్రయత్నం చేస్తే, దానికి దిగజారిన శక్తులు ఏమవుతాయో చూపించాం. ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదు, అది కోట్లాది మంది భారతీయుల మనోభావాలకు ప్రతినిధిగా నిలిచింది అని మల్లారెడ్డి స్పష్టంచేశారు. ప్రధాని మోదీ ప్రసంగాన్ని ఉటంకిస్తూ, మే 6 అర్ధరాత్రి నుంచి మే 7 ఉదయం వరకు జరిగిన దాడులు భారత శక్తిని ప్రపంచానికి చాటించాయి. శత్రువులకు తగిన బుద్ధి చెప్పడంలో భారత సాయుధ దళాలు కీలకపాత్ర పోషించాయి. వారి వీరోచిత చర్యలను దేశంలోని ప్రతి తల్లి, సోదరి, కుమార్తెకు అంకితంగా అర్పించాలి అని పేర్కొన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలపై దాడులు జరిపినప్పటికీ, దాని నైతిక విలువలపై కూడా గట్టి దెబ్బ తగిలింది. భారతదేశం తన సైనిక మౌలిక వనరుల సామర్థ్యాన్ని చూపించింది. పాకిస్తాన్ భవిష్యత్తులో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే, మరిన్ని చర్యలు తప్పవని స్పష్టంచేశాం అని మల్లారెడ్డి హితవు పలికారు. ఉగ్రవాదానికి ఆసరా ఇస్తున్న పాకిస్తాన్ సైన్యం, ప్రభుత్వం తమ దేశాన్ని తామే నాశనం చేసుకుంటున్నాయి. ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయకపోతే, ఆ దేశానికి మనుగడలే శూన్యమవుతుంది. భారతదేశం ఇకపై ఎలాంటి అణు బెదిరింపులను భరించదు. కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు భారత దేశం సిద్ధంగా ఉంది అని మల్లారెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన, ప్రధాని మోదీ, సైనికాధికారులు, శాస్త్రవేత్తలు, దేశ ప్రజల ఐక్యతకు సెల్యూట్ చేస్తూ, ఈ విజయాన్ని దేశంలోని ప్రతి మహిళకు అంకితం చేస్తున్నట్టు తెలిపారు.

# జనగాం జిల్లా క్రీడల శాఖ అధికారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేత

తొలిఅడుగు, జనగామ, మే13 : జనగాం జిల్లా క్రీడల శాఖ అధికారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మెడల్స్ ప్రోగ్రాం సీఎం కప్ స్టేట్ లెవెల్ బాక్సింగ్ లో అబ్బాస్ బాక్సింగ్ అకాడమీ స్టూడెంట్ ప్రణయ్ బ్రాంచ్ మెడల్ సాధించినందుకు ఈరోజు కలెక్టర్ ఆఫీస్ లో మెడల్ సాధించిన వారందరినీ కలెక్టర్ రిజ్వాన్ భాషా చేతుల మీదుగా మెడల్స్ సర్టిఫికెట్. తీసుకోవడం జరిగింది. మాస్టర్ అబ్బాస్ మాట్లాడుతూ మా అకాడమీ నుండి మెడల్ సాధించినందుకు ప్రణయ్ కి కంగ్రాట్యులేషన్ మరిన్ని మెడల్స్ సాధించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నాను అని తెలియజేశారు. కోచ్ మెరుగు క్రాంతి కుమార్. సిహెచ్ అనూష. తదితరులు పాల్గొన్నారు.




## ఈటల రాజేందర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన జగ్గారెడ్డి వాక్యాలను ఖండించిన డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్

తొలిఅడుగు, జనగామ, మే13 : మాచర్ల బిక్షపతి ముదిరాజ్ మాట్లాడుతూ జగ్గారెడ్డి మీయొక్క దురాహంకార బుద్దిని మార్చుకోవాలి లేకుంటే తగిన బుద్ధి చెబుతాం ముఖ్యంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ముదిరాజు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగ్గారెడ్డి వాక్యాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నామని నిత్యం ప్రజా శ్రేయస్సు కొరకు జీవితాన్ని సైతం త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు రాజేందర్ అటువంటి మహానుభావుడు పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం మూర?త్వమని ముఖ్యంగా జగ్గారెడ్డి ని ప్రజలు గత ఎలక్షన్ లో ఏ విధంగా తిరస్కరించారో వారి గుర్తు చేసుకోవాలని అన్నారు ఇటువంటి వ్యాఖ్యలు మరొకసారి పునరావృతమైతే రాష్ట్రవ్యాప్తంగా కూడా బహుజన సంఘాల



ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది.

# సింగారం పంచాయతీలో తాగునీటి ఇక్కట్లు

- గుక్కెడు నీటికోసం సాయి నగర్ వాసుల విలవిల
- వారంరోజులుగా నిలిచిపోయిన మిషన్ భగీరథ నీటి సరఫరా
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు మరిసిన పంచాయతీ అధికారులు
- ప్రత్యేకాధికారి రారు.. పట్టించుకోరు
- తక్షణమే అధికారులు మంచినీటి కష్టాలు తీర్చాలి
- సామాజిక కార్యకర్త కర్నె రవి



తొలిఅడుగు, మణుగూరు, మే 13 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మండు వేసవిలో మండలంలోని సమితి సింగారం పంచాయతీలోని సాయి నగర్ వాసులు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,బిందెడు నీటి కోసం మహిళలు అష్టకష్టాలు పడుతు సుదూర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకుని దాహార్తి తీర్చుకుంటున్న అధికారులు మాత్రం చలనం కనిపించలేదని సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నె రవి అధికార తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు.గత వారం రోజులుగా మిషన్ భగీరథ పథకం ద్వారా అందించే మంచినీటి

సరఫరా నిలిచిపోయి సాయి నగర్ వాసులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న వారి నీటి కష్టాలను తీర్చడంలో అధికారుల పూర్తిగా వైపల్యం చెందారని విమర్శించారు.కనీసం సింగారం పంచాయతీ ప్రత్యేక అధికారి కానీ,మిషన్ భగీరథ అధికారులు కానీ,

మండల పంచాయతీ అధికారి కానీ ప్రజల మంచినీటి కష్టాలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు.

ప్రత్యామ్నాయంగా మంచినీటిని ట్యాంకర్ల ద్వారా అందించడమే అధికారులు మర్చిపోయారని ఆరోపించారు.నీళ్ల కోసం పనులు మానుకొని రాత్రింబవళ్లు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి గ్రామంలో నెలకొన్నదన్నారు. దినంలో నల్లాలు ఎప్పుడొస్తాయో తెలియక రాత్రింబవళ్లు నీళ్ల కోసం పనులు మానుకొని పడిగాపులు కాస్తున్నా ప్రజలను అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఏ ఒక్క అధికారి కానీ సాయి నగర్ వాసుల నీటి గోస ఎందుకు తీర్చడం లేదని ప్రశ్నించారు. ప్రజలు ఎవరికి చెప్పుకోలేక సతమాతమవుతున్నా, పంచాయతీ అధికారులు మాత్రం తమకేమీ పట్టవు అన్నట్టు వ్యవహరిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య ను పట్టించుకోవాల్సిన ప్రత్యేక అధికారికి ఫోన్ చేసినా కనీసం సందించడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు రవి తెలిపారు. గ్రామానికి పుష్కలంగా నీరు అందించే అవకాశం ఉన్నా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందిచి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

తాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిచో ప్రజలతో కలసి పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి అందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కోశాధికారికి సన్మానం



తొలిఅడుగు, హుజురాబాద్, మే 13 : హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గా కొమరవెల్లి హరిప్రసాద్ , ఉపాధ్యక్షుడిగా మండల యాదగిరి , కోశాధికారిగా చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా ఈరోజు అంబేద్కర్ చౌరస్తా దగ్గర దాట్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ వాకర్స్ గ్రౌండ్ అభివృద్ధికి నూతన కార్యవర్గం చిత్తశుద్ధి తో కృషి చేయాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సిటిజెన్ ఫోరం ప్రెసిడెంట్ చందుపట్ల జనార్ధన్, కార్యదర్శి సందేల వెంకన్న, మాజీ వాకర్స్ అధ్యక్షుడు వేముల గోవర్ధన్ , వేల్పుల రత్నం, ఆకుల సదానందం, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, అబ్దుల్ మతిన్, కొనిపాక సమ్మన్న పంజాల రవీందర్ గౌడ్, గాజర్ల బుచ్చి రాజం, కడారి ఆదాం, బత్తుల రాజు లింగం , రొంటాల సుమన్, ఎర్ర రాజు, గోస్కుల మధుకర్, సిరికొండ సమ్మయ్య, వేల్పుల ప్రభాకర్, గూళ్ళ విష్ణు, గొట్టే కుమార్, మిల్కూరి రామచంద్రం, పాల్గొన్నారు.

# జుట్టుకు తిప్పలు తప్పవు..!



తొలిఅడుగు, జుట్టు ఆరోగ్యం కోసం సరైన విటమిన్లు తీసుకోవడం ఎంతో అవసరం. ఇవి కేవలం శరీర శక్తికే కాదు, కుదుళ్ల బలానికి కూడా అవసరం. జుట్టు ఊడటం, పల్చబడటం వంటి సమస్యలకి విటమిన్ లోపమే కారణం. ఈ సమస్యలను నివారించేందుకు తప్పనిసరిగా కొన్ని ముఖ్యమైన పోషకాలు శరీరానికి అందాల్సిన అవసరం ఉంది. జుట్టు ఆరోగ్యం కోసం కొన్ని ముఖ్యమైన విటమిన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి. ఇవి శరీరానికి శక్తిని ఇచ్చే ప్రక్రియలతో పాటు జుట్టు కుదుళ్లను బలంగా ఉంచేందుకు కూడా సహాయపడతాయి. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. పొడిబారిన జుట్టు సమస్యతో బాధపడేవారు జింక్ ఉపయోగాన్ని తప్పనిసరిగా గుర్తించాలి. జుట్టు మృదువుగా మారే ప్రక్రియలో జింక్ కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో జింక్ స్థాయి తక్కువగా ఉంటే జుట్టు బలహీనంగా మారుతుంది. అందుకే జింక్ ఉండే ఆహారాలను నిత్యం తీసుకోవడం మంచిది. విటమిన్ సి లాగే విటమిన్ ఇ కూడా జుట్టుపై ప్రభావాన్ని చూపుతుంది. ఆక్సిడేటివ్ ్ట్రెస్ ను తగ్గించే శక్తి దీనిలో ఉంటుంది. ఇది జుట్టు కుదుళ్లను రక్షిస్తుంది. దెబ్బతిన్న కుదుళ్లు మళ్లీ బలంగా మారేలా చేస్తుంది. దీని వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. విటమిన్ డి సమృద్ధిగా ఉన్నప్పుడు జుట్టు ఎదుగుదల మెరుగవుతుంది. కొన్ని అధ్యయనాలు కూడా దీన్ని సమర్థించాయి. కొత్త కుదుళ్లు తలపై ఏర్పడేందుకు ఇది సహాయపడుతుంది. రోజూ కొంత సూర్యరశ్మిని తీసుకోవడం ద్వారా శరీరానికి విటమిన్ డి అందుతుంది. జుట్టు పలచబడటం, ఊడటం లాంటి సమస్యలకు విటమిన్ లోపాలే కారణమవుతాయి. అలాంటి లోపాలను సరిదిద్దేందుకు కొన్ని సప్లిమెంట్స్ అవసరం అవుతాయి. వీటిని డాక్టర్ల సూచన మేరకు తీసుకోవడం మంచిది. ఈ సప్లిమెంట్స్ ద్వారా శరీరంలో అవసరమైన విటమిన్స్ సమతుల్యంగా చేరతాయి.జుట్టుకు మేలు చేసే విటమిన్స్ లో విటమిన్ బి7 కూడా ముఖ్యమైనది. ఇది కుదుళ్ల బలాన్ని పెంచుతుంది. జుట్టు ఎదుగుదలలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. బయోటిన్ అనే రూపంలో ఈ విటమిన్ అందుబాటులో ఉంటుంది. ఈ విటమిన్ ఉన్న ఆహార పదార్థాలు తీసుకుంటే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది.శరీరంలో ఐరన్ అవసరమైనంతగా పనిచేయాలంటే విటమిన్ సి ఉండాలి. ఐరన్ శోషణకు ఇది తోడ్పడుతుంది. విటమిన్ సి లోపం వల్ల ఐరన్ సమర్థవంతంగా పని చేయకపోవచ్చు. జుట్టు ఎదుగుదలకు ఇది అవసరం. ఫలితంగా జుట్టు ఆరోగ్యం మెరుగవుతుంది. విటమిన్ సి జుట్టు కుదుళ్లను కాపాడుతుంది. బలహీనంగా ఉన్న కుదుళ్లను బలంగా మారుస్తుంది. జుట్టు పొడవకుండా చూసుకుంటుంది. జుట్టు బాగా పెరగాలంటే కుదుళ్లు బలంగా ఉండాలి. కాబట్టి విటమిన్ సి తీసుకోవడం చాలా అవసరం. ఈ విటమిన్లు సరైన మోతాదులో శరీరానికి చేరితే జుట్టు ఆరోగ్యం బాగుంటుంది. ఏ విటమిన్ తక్కువైనా జుట్టు సమస్యలు వస్తాయి. అందుకే డాక్టర్ సలహాతో సరైన ఆహారం తీసుకోవాలి. అప్పుడే జుట్టు బలంగా, పొడిబారకుండా, ఆరోగ్యంగా ఉంటుంది.

# నిగనిగలాడే మామిడి పండ్లు.. లోపల కాలకూట విషం..!



తొలిఅడుగు, : కాల్షియం కార్బైడ్ ఇది నిషేధిత పదార్థం. కానీ పండ్ల వ్యాపారులు మాత్రం 15 కిలోల మామిడికాయలు పండ్లుగా మారేందుకు కాల్షియం కార్బైడ్‌కు సంబంధించి చిన్న సాషెట్‌ను సబ్బు పెట్టెల్లో పెట్టి మగ్గిస్తున్నారు. దీంతో 3,4 రోజుల్లో జరిగే మగ్గింపు ప్రక్రియ కేవలం 1 రోజులోనే పూర్తవుతుంది. ఇదే వ్యాపారులకు దురాశను కలిగించింది. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన కాల్షియం కార్బైడ్‌ను వినియోగిస్తూ కృత్రిమ పద్ధతిలో మామిడి పండ్లను మగ్గ పెడుతున్న గోదాంలపై సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు,జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.హైదరాబాద్ పాతబస్తీ, మలక్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సలీమ్ నగర్, శాలి వాహన నగర్ లలో గోదాములపై దాడి చేశారు . సలీమ్ నగర్ గోదాంలో సుమారు రూ.60 వేలు.శాలివాహన నగర్ లో రూ.3.50 లక్షల విలువ గల పండ్లను స్వాధీనం చేసుకున్నారు. ఇళ్లను గోదాంలుగా ఉపయోగిస్తూ నిబంధనలకు విరుద్ధంగా పండ్లను మాగ పెట్టేందుకు ఎథిలైన్, కాల్షియం కార్బైడ్, కాల్షియం ఎసిటిలైడ్ వంటి కెమికల్స్‌ను ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా కెమికల్స్ వాడటం వల్ల ప్రజలకు చర్మ, ఊపిరితిత్తులు.. తదితర ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. కాల్షియం కార్బైడ్ ఇది నిషేధిత పదార్థం. కానీ పండ్ల వ్యాపారులు మాత్రం 15 కిలోల మామిడికాయలు పండ్లుగా మారేందుకు కాల్షియం కార్బైడ్‌కు సంబంధించి చిన్న సాషెట్‌ను సబ్బు పెట్టెల్లో పెట్టి మగ్గిస్తున్నారు. దీంతో 3,4 రోజుల్లో జరిగే మగ్గింపు ప్రక్రియ కేవలం 1 రోజులోనే పూర్తవుతుంది. ఇదే వ్యాపారులకు దురాశను కలిగించింది.

# చర్మంపై ఇలాంటి లక్షణాలు కనిస్తున్నాయా..?




తొలిఅడుగు,కాలేయం మన మొత్తం శరీరాన్ని జాగ్రత్తగా చూసుకుంటుంది. ప్రధానంగా కాలేయం ఆహారం, నీరు, విష పదార్థాలను ఫిల్టర్ చేయడానికి పనిచేస్తుంది. కాలేయం కొవ్వుగా మారినప్పుడు, దాని లక్షణాలు ప్రారంభంలో చాలా తేలికగా ఉంటాయి.. కొన్నిసార్లు అవి గుర్తించబడవు. వ్యాధి పెరిగే కొద్దీ, దాని లక్షణాలు చర్మంపై కూడా కనిపిస్తాయి. చర్మంపై లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో కాలేయం (లివర్) ఒకటి.. కాలేయాన్ని శరీర నిర్వాహక అవయవం అంటారు. ఎందుకంటే.. కాలేయం మన మొత్తం శరీరాన్ని జాగ్రత్తగా చూసుకుంటుంది.. శరీరంలోని ప్రతి భాగానికి సంబంధించిన అవసరాలను తీరుస్తుంది. కాలేయంలో ఏదైనా ఇన్ఫెక్షన్ సంభవిస్తే, దాని ప్రభావం మొత్తం శరీరంపై కనిపిస్తుంది. ఫ్యాటీ లివర్ కూడా ఒక రకమైన లివర్ ఇన్ఫెక్షన్.. దీనిలో, అదనపు కొవ్వు కాలేయంపై పేరుకుపోతుంది. ఆల్కహాల్, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, క్రమరహిత జీవనశైలి కాలేయంలో కొవ్వు పేరుకుపోవడానికి కారణాలు.. కాలేయం కొవ్వుగా మారినప్పుడు శరీరంపై ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..? డయాబెటిస్, అధిక రక్తపోటు, ఊబకాయం, అధిక కొలెస్ట్రాల్ కూడా ఫ్యాటీ లివర్ వెనుక కారణాలు.. కాలేయం కొవ్వుగా (ఫ్యాటీ లివర్) మారినప్పుడు, అనేక తీవ్రమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ఫ్యాటీ లివర్ అనేది ఒక వ్యాధి.. ఇది అనేక ఇతర వ్యాధులకు కూడా ప్రారంభం. కాబట్టి, కాలేయం కొవ్వుగా మారిన వెంటనే దాని చికిత్స ప్రారంభించాలి. కాలేయం కొవ్వుగా మారినప్పుడు, చర్మంపై కూడా అనేక లక్షణాలు కనిపిస్తాయి. ఆ లక్షణాల ద్వారా వ్యాధి తీవ్రత నిర్ణయించబడుతుంది. చర్మంపై తీవ్రమైన లక్షణాలు కనిపిస్తే కాలేయం మరింత అనారోగ్యానికి గురవుతోందని అర్థం చేసుకోవాలి. కాలేయం మొత్తం శరీరాన్ని జాగ్రత్తగా చూసుకుంటుంది. కాలేయం నిర్దిష్ట విధి ఆహారం, నీరు, విష పదార్థాలను ఫిల్టర్ చేసి తొలగించడం. కాలేయం కొవ్వుగా మారినప్పుడు, ఈ విధులు దెబ్బతింటాయి.. దీని ప్రభావం చర్మంపై కనిపిస్తుంది. కాలేయ పనితీరు తగ్గినప్పుడు, చర్మంపై దురదతో కూడిన దద్దుర్లు కనిపిస్తాయి. దీనితో పాటు, చర్మంపై మచ్చల వంటి దద్దుర్లు కనిపిస్తాయి. ముఖంపై నల్లటి మచ్చలు లేదా ఎరుపుతో పాటు, కళ్ళ కింద నల్లటి వలయాలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

# కోహ్లీ రిటైర్మెంట్ పై ఎమోషనల్ అయిన మియాన్ భాయ్!



తొలిఅడుగు, విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్‌కు మహ్మద్ సిరాజ్ ఇచ్చిన భావోద్వేగ నివాళి హృదయాలను తాకింది. "నా సూపర్ హీరోకి..." అంటూ ప్రారంభమైన అతని పోస్ట్, కోహ్లీతో ఉన్న బంధాన్ని ప్రతిబింబించింది. కోహ్లీ ఆటలోనే కాదు, జీవితంలోనూ తనకు మార్గదర్శకుడిగా ఉన్నారని సిరాజ్ తెలిపాడు. కోహ్లీ ప్రేరణ మరెన్నో తరాల క్రికెటర్లలో జీవించనుంది. భారత క్రికెట్‌కు ఒక శకం ముగిసింది. విరాట్ కోహ్లీ తన అద్భుతమైన టెస్ట్ కెరీర్‌కు వీడ్కోలు పలికిన క్షణం, క్రికెట్ ప్రపంచం మొత్తం అతనికి ధన్యవాదాలు తెలిపింది. కానీ ఈ నివాళులన్నింటిలో ప్రత్యేకంగా నిలిచినది భారత స్పీడ్‌స్టర్ మహమ్మద్ సిరాజ్ పోస్ట్. "నా సూపర్ హీరోకి" అంటూ మొదలైన అతని మాటలు అభిమానులను కన్నీటి పర్యంతం చేశాయి. ఇది కేవలం సామాజిక మాధ్యమాలలో పోస్టు కాదు, అది ఒక జీవితాన్ని మార్చిన వ్యక్తికి తమ్ముడు ఇచ్చిన హృదయపూర్వక సెల్యూట్. సిరాజ్ కోహ్లీని గురువు అనే పదంతో కాకుండా, "సూపర్ హీరో" అనే సూటి పదంతో గుర్తించడం, ఆ ఇద్దరి మధ్య ఉన్న అనుబంధాన్ని చెబుతుంది. కోహ్లీ సిరాజ్‌కి కేవలం సీనియర్ ఆటగాడు కాదు, అతని ప్రేరణ, ఆదరణ ఇచ్చే అన్నయ్య. విరాట్ కోహ్లీ టెస్ట్ కెరీర్‌ను సిరాజ్ "అద్భుతమైన కెరీర్"గా అభివర్ణించాడు. 123 టెస్టుల్లో 9230 పరుగులు, 30 సెంచరీలు, కెప్టెన్‌గా 40 విజయాలు సాధించడమే కాకుండా, కోహ్లీ తనకంటే తక్కువ అనుభవం ఉన్న ఆటగాళ్లకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచాడు. అయితే సిరాజ్ తన నివాళిలో గణాంకాల కంటే ఎక్కువగా 'వారసత్వాన్ని' ప్రస్తావించాడు. కోహ్లీ తన మానసిక బలంతో, ఫిట్‌నెస్‌తో, అంకితభావంతో భారత క్రికెట్‌ను ఒక కొత్త దిశగా నడిపించాడని ఆయన అన్నారు. కోహ్లీ డ్రెస్సింగ్‌రూమ్‌లో లేకపోవడం ఒక శూన్యాన్ని సృష్టిస్తుందని, అది ఎప్పటికీ భర్తీ అయ్యే పరిస్థితి కాదని చెప్పడం సిరాజ్‌కు అతనంటే ఎంతగా ఇష్టమో సూచిస్తుంది. "ఎల్లప్పుడూ నాతో ఉన్నందుకు ధన్యవాదాలు, భయ్యా" అంటూ తన భావోద్వేగాన్ని పంచుకున్నాడు. విరాట్ టెస్ట్ వారసత్వం కేవలం పరుగులు లేదా సెంచరీల విషయంలో కాకుండా, అతను ఆటపై చూపిన ప్యాషన్, నైతికత, భారత జట్టులోని స్థాయిని ఎత్తిపోతల చేసిన మార్గదర్శకతలో ఉంది. అతను టెస్ట్ ఫార్మాట్‌ను ప్రేమించాడు, గౌరవించాడు, శాసించాడు. అతను ఆసీస్‌లో భారత్‌కు తొలి టెస్ట్ సిరీస్ గెలిపించిన నాయకుడు. అతని ఫిట్‌నెస్ సంస్కృతిని టీమ్‌లో నాటిన నాయకుడు. ఆటను ఒక అత్యున్నత స్థాయిలో తీసుకెళ్లిన ప్రయాణికుడు. ఈ క్రమంలో, మహమ్మద్ సిరాజ్ తరపున వచ్చిన ఈ "సూపర్ హీరో"కు నివాళి ఒక తమ్ముడు తన అన్నకి చెప్పిన ఎమోషనల్ వ్యాఖ్య. కోహ్లీ టెస్ట్ నుంచి తప్పుకున్నా, అతని ప్రభావం ఆటలో నిరంతరం ఉండబోతుంది. మరెన్నో తరం క్రికెటర్లకు, అభిమానులకు, అతను 'సూపర్ హీరో'గానే నిలిచిపోతాడు.

## కోహ్లికి వెల్లువెత్తిన అభినందనలు..



తొలిఅడుగు, టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లికి క్రీడా ప్రముఖులు అభినందనలు తెలుపుతున్నారు. క్రికెట్ దిగ్గజం సచిన్‌తో సహా పలువురు మాజీ క్రికెటర్లు, ప్రస్తుత ఆటగాళ్లు కోహ్లీ సేవలను కొనియాడారు. అతనిలాంటి క్రికెటర్ చాలా అరుదుగా లభిస్తాడని సచిన్ పేర్కొన్నాడు. యువ క్రికెటర్లు తమ కలలను సాకారం చేసుకునేలా కోహ్లీ వారసత్వాన్ని నిర్మించాడని ప్రశంసించాడు. భారత క్రికెట్‌పై చెరగని ముద్ర వేశాడని కొనియాడాడు. వీరేంద్ర సెహ్వాగ్, యువరాజ్ సింగ్, గౌతం గంభీర్, ద్రవిడ్, లక్ష్మణ్, కైఫ్, జహీర్ ఖాన్, హర్భజన్ తదితరులు సయితం కోహ్లిని ప్రశంసలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా కోహ్లీ సతీమణి అనుష్క శర్మ పెట్టిన ఎమోషనల్ పోస్ట్ వైరల్‌గా మారింది. అనుష్క తన భర్త కోహ్లీ గురించి భావోద్వేగ పోస్టును షేర్ చేసింది. అంద రూ రికార్డుల, మైలురాళ్ల గురించే మాట్లాడవచ్చు. నాకు మాత్రం నువ్వు దాచుకున్న కన్నీళ్లు.. ఎవరికి తెలియకుండా నీతో ను వ్వు చేసిన యుద్ధలు చిరకాలం గుర్తుండిపోతాయి. టెస్టు క్రికెట్‌పై నీకు న్న ప్రేమ, అంకిత భావాన్ని ఎప్పటికీ మరచిపోలేను. ప్రతి టెస్టు సిరీస్ తర్వాత నువ్వు ఎంతో గొప్పగా తిరిగి వచ్చేవాడివి. నువ్వు ఎదిగిన వి ధానాన్ని పక్కన ఉండి చూడడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తానని అనుష్క పేర్కొంది. ప్రతి ఆటగాడి కెరీర్‌లో ఏదో ఒకరోజు రిటైర్మెంట్ ఉంటుందని, నీవు టెస్టుల నుంచి రిటైర్ అవుతావని తెలు సు. ఆటలో నీవు సాధించనిది ఏదీ లేదని, టెస్టులకు గుడ్‌బై చెప్పేందుకు ఇదే మంచి సమయమని నీవు భావించి తీసుకున్న నిర్ణయాన్ని భార్యగా తాను గౌరవిస్తానని అనుష్క తన పోస్టులో తెలిపింది.

## రోహిత్ - విరాట్ స్థానాలను భర్తీ చేసేదెవరు?



తొలిఅడుగు, దశాబ్దానికిపైగా టెస్ట్ క్రికెట్‌ను ఏలిన రోహిత్ – విరాట్.. ఆ ఫార్మాట్‌కి వీడ్కోలు పలికారు. దిగ్గజ ద్వయం రిటైర్మెంట్‌తో వాళ్ల స్థానాలను ఏ ప్లేయర్లతో భర్తీ చేయబోతున్నారు? ఇంగ్లండ్ సిరీస్‌లో వాళ్ల ఏ మేర రాణిస్తారు? ఇప్పుడిదే టాపిక్ స్పోర్ట్స్ సర్కిల్స్‌ని ఊపేస్తోంది. ఒకరు హిట్ మ్యాన్.. మరొకరు రన్‌మెషిన్.. వీరకొట్టుడు.. నాటుకొట్టుడు.. దంచికొట్టుడుకి కేరాఫ్ అడ్రస్.. వీళ్లిద్దరూ ఆడుతుంటే అభిమానికి పండుగే.. అయితే.. ఉన్నట్టుండి రోజుల వ్యవధిలో ఇద్దరూ లాంగ్ ఫార్మాట్‌కి వీడ్కోలు పలికారు. ఈ అనూహ్య నిర్ణయం క్రికెట్ లవర్స్‌ని డిసప్పాయింట్ చేసింది. దశాబ్దకాలంగా టీమిండియాకు మూలస్తంభాలుగా నిలిచారు రోహిత్, విరాట్. గతేడాది టీ20 ప్రపంచకప్ సాధించాక.. ముందుగా కోహ్లీ ఆ తర్వాత రోహిత్ పొట్టి ఫార్మాట్‌కి రిటైర్మెంట్ ప్రకటించారు. టెస్ట్ క్రికెట్ విషయంలోనూ వీళ్లిద్దరూ దాదాపు ఒకే సమయంలో వీడ్కోలు పలికారు. అయితే వీళ్లిద్దరి విషయంలో బీసీసీఐ భిన్నంగా ప్రవర్తించిందనే ఆరోపణలు వస్తున్నాయి.

గత కొంతకాలంగా టెస్ట్ ఫార్మాట్‌లో విఫలమవుతున్న రోహిత్ .. ఈనెల 7న సెలక్టర్లతో సమావేశమయ్యాడు. ఆ తర్వాత హఠాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఘోరంగా విఫలమైన రోహిత్.. ఐదో టెస్ట్‌లో స్వయంగా తప్పుకున్నాడు. ఇక భవిష్యత్ ప్రణాళికలో రోహిత్ లేదని బోర్డ్ చెప్పడంతో.. టెస్ట్ ఫార్మాట్ నుంచి తప్పుకున్నాడు. రోహిత్ తర్వాత కోహ్లీ కూడా తన వీడ్కోలు నిర్ణయాన్ని ప్రకటించాడు. దీంతో డెసిషన్ వెనక్కి తీసుకోవాలని బీసీసీఐ ఒత్తిడి చేసిందని తెలుస్తోంది. కానీ కోహ్లీ మాత్రం ససేమిరా అన్నాడట. ఇద్దరు స్టార్ ప్లేయర్ల విషయంలో బీసీసీఐ భిన్నంగా ప్రవర్తించిందన్న ఆరోపణలు మిన్నంటుతున్నాయి. దిగ్గజాల టెస్ట్ కెరీర్ ఒకే నెలలో ముగియడంతో భారత అభిమానులు నిరాశలో మునిగిపోయారు. వచ్చే నెల 20 నుంచి ఇంగ్లండ్‌లో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ప్రారంభంకానుంది. ఆ సిరీస్‌లో ఈ ద్వయం లేని లోటు ఏ ఆటగాళ్లతో భర్తీ చేస్తారనే చర్చ మొదలైంది. ఈ రేసులో పలువురు యంగ్‌స్టర్లు కనిపిస్తున్నారు. రెడ్‌బాల్ క్రికెట్‌లో సర్ఫరాజ్ అసాధారణ ప్రతిభ కనబరుస్తున్నాడు. మిడిల్ ఆర్డర్‌ను బలోపేతం చేయడానికి సర్ఫరాజ్ మంచి పోటీ ఇవ్వగలడు. ఇక జట్టు అవసరాల దృష్ట్యా కేఎల్ రాహుల్ ఏ స్థానంలోనైనా ఆడుతూ రాణిస్తున్నాడు. కొన్నిసార్లు ఓపెనర్‌గా మరికొన్నిసార్లు మిడిల్ ఆర్డర్‌లో.. ఇంకొన్ని సార్లు లోయర్ ఆర్డర్‌లో అదరగొడుతున్నాడు. కోహ్లీ రిటైర్మెంట్‌తో 4వ ప్లేస్‌లో ఆడటం దాదాపు ఖాయం కావొచ్చు. విరాట్ ప్లేస్‌ని శ్రేయస్ అయ్యర్‌తో భర్తీ చేస్తారనే టాక్ కూడా బాగా వినిపిస్తోంది. సాయి సుదర్శన్ ఐపీఎల్‌లో బాగా రాణిస్తున్నాడు.

# డబ్ల్యూటీసీ ఫైనల్‌కు తుది టీమ్‌ను ప్రకటించిన కంగారులు!

తొలిఅడుగు, ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ ఫైనల్, వెస్టిండీస్ టూర్ల కోసం అనుభవజ్ఞులూ, యువతతో కూడిన తుది జట్టును ప్రకటించింది. కామెరాన్ గ్రీన్ తిరిగి రావడం, సామ్ కాన్స్టాస్ ఓపెనర్‌గా ఎంపిక కావడం విశేషం. బౌలింగ్ విభాగంలో స్కాట్ బోలాండ్‌తో పాటు స్టార్క్, కమ్మిన్స్, హేజిల్‌వుడ్ లు ఉన్నారు. జట్టు బలమైనదిగా ఉండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌తో పాటూ, వెస్టిండీస్ పర్యటన కోసం 16 మంది సభ్యులతో కూడిన బలమైన, అనుభవం కలిగిన జట్టును ప్రకటించింది. పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని ఈ జట్టులో అనేక ప్రధాన ఆటగాళ్లతో పాటు కొత్త అవకాశాలు అందుకున్న ఆటగాళ్లకు కూడా చోటు కల్పించారు. ముఖ్యంగా, వెన్ను శస్త్రచికిత్స అనంతరం తిరిగి వచ్చిన ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ పునరాగమనం ఆస్ట్రేలియా జట్టుకు బలాన్ని చేకూర్చింది. అతని తిరిగివచ్చే అంశం టెస్ట్ క్రికెట్లో ఆస్ట్రేలియా ఆల్‌రౌండ్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. అలాగే, దేశీయ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శనలతో ఆకట్టుకున్న బ్యూ వెబ్‌స్టర్‌కు ఎంపిక జరగడం గమనార్హం.బ్యాటింగ్ విభాగంలో, టాప్ ఫామ్‌లో ఉన్న ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్, మార్నస్ లాబుస్చాగ్నే, ఉస్మాన్ ఖవాజా లాంటి అనుభవజ్ఞులు ఉన్నారు. వికెట్ కీపర్లుగా అలెక్స్ కారీ, జోష్ ఇంగ్లిస్ లు ఎంపికయ్యారు. స్పిన్ విభాగంలో నాథన్ లియాన్, మాథ్యూ కుహ్నెమాన్ కీలక పాత్ర పోషించనున్నారు. ఇక ఫాస్ట్ బౌలింగ్ విభాగాన్ని పాట్ కమ్మిన్స్, మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, స్కాట్ బోలాండ్‌ల బృందం నాయకత్వం వహించనుంది. ఇది ప్రత్యర్థి జట్లకు గట్టి పోటీని అందించే బౌలింగ్ దళంగా మారుతుంది. ఒక ఆశ్చర్యకరమైన ఎంపికగా సామ్ కాన్స్టాస్‌ను ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా జట్టులో చేర్చారు. భారత్‌తో జరిగిన బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో అతను చూపించిన ప్రతిభ జట్టు సెలెక్షన్‌లో కీలకంగా మారింది. మరోవైపు, ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 48 మ్యాచ్‌ల్లో 177 వికెట్లు తీసిన బ్రెండన్ డాగెట్ ట్రావెలింగ్ రిజర్వ్‌గా ఎంపికయ్యాడు. అతనికి ఇది అంతర్జాతీయ స్థాయిలో మరో అవకాశంగా మారవచ్చు. ఈ జట్టు లార్డ్స్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగనున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ తుదికి, ఆ




తర్వాతి వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌కు మార్పులు లేకుండానే ఎంపిక చేయబడింది. ఈ నిర్ణయం జట్టులో స్థిరత్వాన్ని కల్పించే ప్రయత్నంగా భావించవచ్చు. ఆసక్తికరంగా, జట్టులో అనుభవం, యువ శక్తికి సమతుల్యత ఉండేలా సెలెక్షన్ జరగడం, ఆస్ట్రేలియా క్రికెట్ దృష్టిని భవిష్యత్తుపై సారించడం స్పష్టమవుతోంది.